క్లుప్తంగా

ఇంద్రజకు డాక్టరేట్



మరిపెడ రూరల్ : మరిపెడ మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన ఇరుగు ఇంద్రజకు రాజస్తాన్ జేజే టీయూ నుంచి ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. డిజైన్ డెవలప్‌మెంట్, క్యారక్టరి సెషన్ ఆఫ్ ఓరల్ డిసింటిగ్రేషన్ టాబ్లెట్ డోనోపెజిల్ హైడ్రోక్లోరైడ్ సెలేజిలైన్, సితలోప్రం హైడ్రోక్లోరైడ్ అనే అంశంపై ఆ విభాగం డాక్టర్ ఖాజా మేహరాజ్ అబుకలామ్, డాక్టర్ రాజేష్ పర్యవేక్షణలో ఇంద్రజ పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

అనాథ బాలికకు చేయూత

కురవి : అమ్మను కోల్పోయి అనాథగా మారిన బాలికకు ఓ వాట్సాప్ గ్రూపు అండగా నిలిచింది. ఆమె పరిస్థితిని వాట్సాప్ గ్రూపు ద్వారా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ తెలియపరిచారు. దీంతో స్పందించిన పలువురు దాతలు రూ.1,16,980 నగదును ప్రకటించారు. ఈ నగదును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ చేతులమీదుగా బాలికకు అందజేయడం జరుగుతుందని శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బజార్‌లో నేడు (శనివారం) ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ నవ్యశ్రీ శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



డోర్నకల్ : మండలంలోని గొల్లచర్లలో శుక్రవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఖాజాబాయి మెమోరియల్ ఆధ్వర్యంలో గొల్లచర్ల స్టేజి సమీపంలోని మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలను డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే పోటీల్లో రెండు రాష్ట్రాలకు చెందిన 60 కు పైగా జట్లు పాల్గొననున్నాయి. విజేతలకు నగదు బహుమతులతో పాటు షీల్డులు ప్రదానం చేయనున్నారు.

గొర్రెల పెంపకంతో వృద్ధి

తొర్రూరు రూరల్ : గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు సైతం గొర్రెల పెంపకాన్ని చేపట్టేందుకు ప్రోత్సహిస్తున్నట్లు సాయి స్వచ్ఛంద సంస్థ మేనేజర్ అడప శిరీష అన్నారు. శుక్రవారం మండలంలోని కంఠాయపాలెం, మడిపల్లి, ఫత్తేపురం గ్రామాల్లో నాబార్డు బ్యాంక్ సహకారంతో చేపట్టిన గొర్రెల పెంపకంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ శిరీష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆసక్తి కలిగిన మహిళలను గుర్తించి గ్రూప్‌లుగా తయారు చేసి, ప్రతి గ్రూప్‌కు నాబార్డు బ్యాంక్ ద్వారా లింకేజీ రుణాలు అందించి గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ మంగళపల్లి సైదులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం సిద్ధం

- మండలంలో 1,520 మంది విద్యార్థులు
- మహిళా సంఘాలకు కుట్టుపని అప్పగింత
- 10వ తేదీ వరకు పాఠశాలలకు చేరవేత

పెద్దవంగర : ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు యూనిఫాంలను అందించేందుకు ముందుకు వచ్చింది. అందులో భాగంగానే విద్యార్థులకు పాఠశాల ప్రారంభ తొలిరోజే వారికి నూతన యూనిఫాం అందించేందుకు ప్రణాళిక రూపొందించింది. దీంతో ఈ ఏడాది నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టి అందించే బాధ్యతను అప్పగించింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ యూనిఫాంల సమస్య తీవ్రంగా ఉండేది. కాంట్రాక్టర్లకు కుట్టు పనిని అప్పగించడంతో పాఠశాలలు ప్రారంభమై నెలలు గడిచిన పూర్తి స్థాయిలో విద్యార్థులకు సరిపడా యూనిఫాంలు అందించక పోయేవారు. కొలతల్లో హెచ్చు తగ్గులు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ నుంచి వస్త్రం కొనుగోలు చేసి మహిళా సంఘాల సభ్యులకు అప్పగించారు. ఫిబ్రవరిలోనే వీఓఏలు ప్రధానోపాధ్యాయుల చొరవతో విద్యార్థుల కొలతలను సేకరించారు.



యూనిఫాం కుట్టు పనులను పరిశీలిస్తున్న సీసీ సుజాత

1,520 యూనిఫాంలు సిద్ధం..

మండలంలో ఐదు జెడ్పీ, ఐదు ప్రాథమికోన్నత, 18 ప్రాథమిక పాఠశాలలతో పాటు ఒక కేజీబీవీతో కలిపి మొత్తం 29 పాఠశాలలు ఉన్నాయి. మండలంలో 28 గ్రామైక్య సంఘాలు, 660 స్వయం సహాయక సంఘాలు ఉండగా అందులో 7,120 మంది సభ్యులు ఉన్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 42 మంది సభ్యులు 1,520 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు కుడుతున్నారు. ఇందులో బాలికలు 770 మంది, బాలురు 750 మంది ఉన్నారు. చిన్న చిన్న పనులు మిగిలాయి. వాటిని సైతం పూర్తి చేసి 10వ తేదీ నాటికి పాఠశాలలకు కుట్టిన దుస్తులు అందజేయనున్నారు. కుట్టు పనులను విద్యాశాఖ, ఐకేపీ అధికారులు , ఎంపీడీఓ వేణుమాధవ్ ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ఒక్కో జతకు రూ.50 మాత్రమే..

ఒక్కో జత కుట్టుకూలీ రూ.50 మాత్రమే ఇస్తున్నారు. దీంతో మహిళా సంఘాల సభ్యులు గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో మహిళ రోజులకు రూ.300 నుంచి 400 కూలీ వస్తోంది. ఎంతో ఓపికగా, సైజులో తేడాలు లేకుండా బట్టలు కుట్టుతున్నామని అయితే మరికొంత గిట్టుబాటు అయితే బాగుండని అంటున్నారు.

నిరంతరం పని ఉండేలా చూడాలి



స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫాం కుట్టడంతో మంచి ఉపాధి పొందుతున్నాం. ప్రభుత్వ పరంగా దుస్తులు కుట్టే పనిని మాకు అందించడం ఎంతో ఆనందంగా ఉంది. జత కుట్టుకు రూ.50 ఇస్తున్నారు. అదనంగా కొంత డబ్బును పెంచితే బాగుండు. నిరంతరం పని ఉండేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవచూపాలి.

- కన్నె అనూష, పెద్దవంగర

రెండు రోజుల్లో పంపిణీ



మండలంలోని 29 పాఠశాలలకు చెందిన 1,520 మంది విద్యార్థులకు దుస్తులు కుట్టాల్సి ఉండగా ఇప్పటికే సిద్ధం చేశారు. చిన్న చిన్న పనులు మిగిలి ఉన్నాయి. వాటిని పూర్తి చేసి 10వ తేదీన నోడల్ అధికారికి అప్పగిస్తాం. 42 మంది సభ్యులు దుస్తులు కుట్టారు. రెండు రోజుల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందేలా చర్యలు చేపడుతున్నాం. మహిళలు ఆర్థికంగా ఎదగడానికే ప్రభుత్వం మహిళా సంఘాలకు అప్పగించింది.

- రమణాచారి, ఏపీఎం, పెద్దవంగర

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న యశస్విని రెడ్డి

తొర్రూరు : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో రెడ్డి సంక్షేమ పరివార సేవా సొసైటీ 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎడ్ల బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సొసైటీ సంఘం నూతన అధ్యక్షుడిగా ముద్దం విక్రమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెన్నం రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొండం నరసింహ రెడ్డి, వల్లపురెడ్డి సుధీర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా తీగల ఉపేందర్ రెడ్డి, కొత్త చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కోశాధికారిగా రావుల అనిల్ రెడ్డి, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి నియమితులు కాగా కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద రెడ్డి కుటుంబాలను ఆదుకొని అండగా ఉండటం, విద్యార్థుల ఉపకార వేతనాలు, రైతులకు సాగులో తోడ్పాటు అందిస్తూ 12 ఏళ్లుగా ఈ సొసైటీ ఎన్నో సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందాడి అచ్చిరెడ్డి, మహబూబ్ రెడ్డి, సూరం ఉపేందర్‌రెడ్డి, కాటం అనంతరెడ్డి, హనుమాండ్ల దేవేందర్ రెడ్డి, నాగిరెడ్డి, నరేందర్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, సతీష్, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

'నకిలీ వైద్యులపై చర్య తీసుకుంటాం'



మరిపెడలో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం

మరిపెడ : పేదల అవసరాలను అవకాశంగా తీసుకొని వచ్చిరాని వైద్యంతో నిలువు దోపిడీ చేస్తున్న నకిలీ వైద్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేష్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జాతీయ వైద్యమండలి, రాష్ట్ర వైద్యమండలి ఆదేశాల మేరకు వైద్య టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడలో ముగ్గురు నకిలీ వైద్యులను గుర్తించామన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్, మందుల షాపు నిర్వహిస్తూ ప్రజలను మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు ఆయన చెప్పారు. ఎలాంటి విద్యార్హతలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లు ఏర్పాటు చేసి హైడోస్, యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ముగ్గురిపై ఎన్ఎంసీ చట్టం 34, 54ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొలిపాక వెంకటస్వామి, వైద్య టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు వేములపల్లి నరేష్‌కుమార్, శిరీష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ గుర్తింపు రద్దుచేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోకేష్



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

గార్ల : విద్యను వ్యాపారం చేస్తున్న స్థానిక ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ డీఈఓను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గార్లకు చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పాఠశాలకు దూరంగా బుక్స్, స్టేషనరీ దుకాణం ఏర్పాటు చేసి విద్యార్థులను అదే దుకాణంలో కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్ చేశారని ఆరోపించారు. దీంతో విద్యార్థులు ఇదే దుకాణంలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బయట దుకాణాల కంటే ఈ దుకాణంలో విద్యార్థులకు అధిక ధరలకు నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని, దీంతో తల్లిదండ్రులపై పెనుభారం పడుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలపై జిల్లా, మండల విద్యాధికారులు చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్ : ఎలాంటి అనుమతి లేకుండా విచ్చలవిడిగా తాము నిర్ణయించి ధరల ప్రకారం పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫాం అమ్ముతున్నారని వెంటనే మహర్షి విద్యాయలంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, వీజేఎస్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయంలో అనుమతి లేకుండా పుస్తకాలు, ఇతర సామగ్రి అమ్ముతున్న క్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం సందర్శించి ధర్నా చేపట్టారు. వెంటనే విద్యాశాఖ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్ల మధు, వెలుగు శ్రావణ్, ఇరుగు మనోజ్, నాయకులు గుగులోత్ సూర్యప్రకాష్, జ్యోతిబాస్, వెంకటేష్, వకాస్, సాయి, కిరణ్, తరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి నాగరాజు హాజరై మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో విచలవిడిగా ఫీజులు, టై, బెల్ట్, స్కూల్ యూనిఫాం, పాఠ్యాపుస్తకాలను, అడ్మిషన్ ఫీజులు దండుకుంటున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మధు, కోశాధికారి మునగాల మహేష్ కుమార్, నాయకులు విజయ్, నాని, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై సూచనలు చేయాలి



శిక్షణలో మాట్లాడుతున్న డాక్టర్ అంబరీష

మహబూబాబాద్ అర్బన్ : హాస్టల్‌లోని విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై వార్డెన్లు, సిబ్బంది ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబాల అంబరీష అన్నారు. బీసీ హాస్టల్ సిబ్బందికి పరిసరాల పరిశుభ్రతపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబరీష హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత తెలియజేయాలని, రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందన్నారు. వసతి గృహంలో ఉండే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హాస్టల్‌లో వంట గది, భోజనశాల, మరుగు దొడ్లల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు తాజా కూరగాయాలు వినియోగించాలన్నారు. వంట వండేటప్పుడు మిషన్ భగీరథ నీటిని వినియోగించాలని, హాస్టల్ చుట్టు శానిటేషన్ చేయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. నరసింహస్వామి, ఏబీసీడీఓ శ్రీనివాస్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, సీహెచ్ఓ కృష్ణార్జున, కేవీరాజు తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమలకు నగదు బదిలీచేయాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లయ్య



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్ : డీడీలు తీసిన గొల్లకురుమలకు నగదు బదిలీ చేయాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ డీడీలు వాపస్ ఇవ్వొద్దని నగదు బదిలీ ద్వారా గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో గొర్రెలు పంపిణి చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగాయని పూర్తిస్థాయిలో విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గొల్లకురుమలకు న్యాయం చేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమవంలో గోవిందు, రఘు, మల్లేశం, రాజు, శ్రీనివాస్, మల్లయ్య, రాంబాబు, శ్రీను, వీరన్న, నరేందర్, రమేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పొక్లెయినర్ ఆపరేటర్ కావాలి

మహబూబాబాద్: మున్సిపల్‌లో వివిధ అత్యవసర పనులు చేపట్టేందుకు పొక్లెయినర్ ఆపరేటర్ కావాలని కమిషనర్ టి.రవీందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నెలకు రూ.23,500 వేతనం ఉంటుందని, డ్రైవింగ్ లైసెన్స్, అనుభవం గల వారు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మున్సిపాలిటీ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌ను సంప్రదించాలన్నారు.

పరామర్శ

కేసముద్రం : మండలంలోని కల్వలకు చెందిన కొండ్రెడ్డి రాంరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. కాగా మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాంరెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి సంతాపం తెలిపారు.

చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలి మృతి

గార్ల : మండలంలోని లింగ్యాతండాకు చెందిన బి.చైతన్యకుమారి(32) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తోంది. ఐదురోజుల క్రితం ఫిట్స్ రావడంతో ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెదడులో బ్లెడ్ క్లాట్ అయిందని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. అక్కడే చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

డోర్నకల్ : డోర్నకల్–చాప్లాతండా మార్గంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడ్డాడు. గొల్లచర్ల శివారు లచ్చాతండాకు చెందిన భూక్యా లక్‌పతి ద్విచక్ర వాహనంపై కుమారుడితో కలిసి డోర్నకల్ వస్తుండగా సీతారామప్రాజెక్ట్ అక్విడక్ట్ సమీపంలో ఆవులు కట్టేసి ఉండగా ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అతనికి గాయాలయ్యాయి.

భద్రన్న మృతి తీరని లోటు

నెహ్రూసెంటర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకుడు భద్రన్న మృతి తీరని లోటని ఆపార్టీ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న తెలిపారు.

నిరుపయోగంగా వాహనాలు

మహబూబాబాద్ /నెహ్రూసెంటర్ : పారిశుద్ధ్య నిర్వహణకు కొనుగోలు చేసిన రూ.75 లక్షల విలువైన వాహనాలు నిరుపయోగంగా మారాయని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో రూ.50 లక్షలతో రోడ్డు స్వీపింగ్ మిషన్, రూ.25 లక్షలతో కాల్వలు శుభ్రం చేసే మిషన్‌ను కొనుగోలు చేశారి ఇప్పుడు అవి మూలనపడ్డాయన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



దంతాలపల్లి : మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన రైతు సుంకరి భాస్కర్‌కు చెందిన గేదె విద్యుదాఘాతంతో మృతిచెందింది. గురువారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో చెట్టు కూలి విద్యుత్ తీగలపై పడింది. దీంతో తీగలు తెగి గేదెపై పడి మృతిచెందన్నారు. గేదె విలువ సుమారు రూ.50 వేల విలువ ఉంటుందని బాధితుడు వాపోయాడు.

కవాతును జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ జిల్లాలో జూలై 7వ తేదీన జరగబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్యమాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓసీ క్లబ్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నేతల సమావేశం శుక్రవారం నిర్వహించారు.

రాయితీపై విత్తనాలు, ఎరువులు అందించాలి

గార్ల : వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు సకాలంలో రాయితీపై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం గార్ల పీఏసీఎస్ కార్యాలయం ఎదుట ఆపార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా, ఆయన మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీఏసీఎస్ సీఈఓ వెంకటేశ్వర్లుకు అందజేశారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

మహబూబాబాద్ అర్బన్ : విద్యార్థినులను, మహిళలను ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ఏఎస్సై ఆనందం తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదో తరగతి సప్లమెంటరీ పరీక్ష అనంతరం విద్యార్థులకు శుక్రవారం చట్టాలపై అవగాహన కల్పించారు. బాధితులు డయల్–100, షీ టీం 87126 56935, 79011 42009 నంబర్లను సంప్రదించాలన్నారు.

'జీలుగ' కుంభకోణంపై విచారణ చేపట్టాలి

తొర్రూరు రూరల్: జీలుగ విత్తనాల కుంభకోణంపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని రైతు ఆగ్రోస్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన చేపట్టి, వ్యవసాయశాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వెంటనే ఉన్నతస్థాయి అధికారులు స్పందించి విత్తనాలు, ఎరువుల దందాపై సమగ్ర విచారణ చేసి ఆగ్రోస్ డీలర్లు, సొసైటీ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ : ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండల రాజన్న, అల్వాల వీరయ్య, కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. చంద్రకళ, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాజన్న, యాకూబ్, ప్రశాంత్, సుజన, సమ్మయ్య, లక్ష్మి, అలివేలు, ప్రియాంక , రమణ, వేణు , కాంతమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

మహబూబాబాద్ రూరల్ : మానుకోట ఎంపీగా పోరిక బలరాంనాయక్ గెలుపొందిన సందర్భంగా ఈదులపూసపల్లిలోని ఇమాంషావలి దర్గాలో నమాజ్ అనంతరం శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండీ.హారుణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి షేక్ అన్వర్ పాషా, హైమత్ ఖాన్, అమీర్, సుబాహన్, ఇమ్రాన్, పాషుల్, మొయిన్, ముబీన్, అక్రం, తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

గార్ల : స్థానిక సీహెచ్‌సీలో మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చింత రమేష్ శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీహెచ్‌సీలు గత ఏడాదిలో 100 మందికి పైగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామని వైద్యులు పేర్కొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి



దోర్నకల్: పెరుమాళ్లసంకీసలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ అర్బన్ : బడిబాట కార్యక్రమంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్ : తల్లిదండ్రులు త మ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఇన్‌చార్జ్ హెచ్ఎం కేదాసు వాసుదేవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హన్మంతునిగూడెం, గుమ్మునూరు పాఠశాలలో హెచ్ఎం, అమ్మ ఆదర్శ సభ్యులతో శుక్రవారం బడిబాట సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్ఎంలు నాగమూణి, బాలాజీ కుమార్, ఉపాధ్యాయులు సరిరామ్, అశోక్‌రెడ్డి, ఆదర్శ మహిళ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'బడిబాట'

తొర్రూరు రూరల్ : మండలంలోని ఆయా గ్రామాలతోపాటు కొమ్మనపెల్లి తండాలో బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయా పాఠశాలలకు చెందిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరుతూ ప్రచారం చేశారు. హెచ్ఎం రాయిపెల్లి యాకయ్య, మాజీ సర్పంచ్ పొద్య రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గార్ల : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్ఎం ఎం.శివ సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గార్ల పట్టణంలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జీపీ కార్యదర్శి కిషన్, సీఆర్పీలు పాల్గొన్నారు.

దోర్నకల్‌లో..

డోర్నకల్ : డోర్నకల్‌తో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. పెరుమాళ్ల సంకీస జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రామ్మూర్తి, ఉపాధ్యాయులు సుంకర శ్రీనివాసరావు, ఎస్ఎంసీ కమిటీ, ఏఎస్ఎంలు గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, ప్రత్యేకతల గురించి వివరించారు.

నెల్లికుదురు : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీడీఓ బాలరాజు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మదనతుర్తిలో శుక్రవారం బడిబాటనిర్వహించారు.


బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

మరిపెడ రూరల్ : బడీడు పిల్లలను తప్పకుండా బడిలో చేర్పించాలని గాలివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం బి.మురళీధర్ అన్నారు. మరిపెడ మండలం గాలివారిగూడెం, పర్కజలతండా గ్రామాల్లో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ పిల్లలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫైజుద్దీన్, బాలు, లింగాల మహేష్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు కవిత, రాములమ్మ, సుధ, అనిత, అచ్చమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా బోధన

మహబూబాబాద్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారు క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో రాణించే విధంగా కృషి చేస్తున్నామని రెడ్యాల ఏహెచ్ఎస్ హెచ్ఎం కే.వెంకటరెడ్డి అన్నారు. మహబూబాద్ మండలంలోని రెడ్యాలలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు వీరాసింగ్, వెంకన్న, సదర్‌లాల్, కాంతారావు, మోహన్ నాయక్, దేవుల, వెంకటలక్ష్మి, శిరీష, హనుమంతు, విజయకుమార్, అంజయ్య, పూల్యా, రమేష్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



కేసముద్రం : జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జయరాజ్, జీపీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ మండల అధ్యక్షుడు జాటోత్ మంగీలాల్ మాట్లాడుతూ..తొమ్మిది నెలల నుంచి జీపీ కార్మికుల వేతనాలు రాకపోవడంతో పూటగడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా వారికి వేతనాలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి గంధసిరి వెంకటేశ్వర్లు, వెంకన్న, వల్లందాసు అనిల్, బిర్రు లక్ష్మణ్, బాల్య నాయక్, టేకుల శ్రీనివాస్, భాస్కర్, కొమురయ్య, సౌందర్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.